పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు



# విధి కుక్కలతో బెంబేలు ఎత్తుతున్న పుర ప్రజలు...!

## విధి కుక్కల కట్టడికి చర్యలు తిసుకోవాలంటున్న పుర ప్రజలు





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 19**

పట్టణంలో ప్రధాన రహదారులు ,తో పాటుగా అన్ని డివిజనల పరిధిలో పదుల సంఖ్యలో వీధి కుక్కలు చేరి ప్రజలను బెంబేలెత్తిస్తున్నారు. రైతు బజార్, భాస్కర్ సెంటర్ , ఆర్యవైశ్య కళ్యాణ మండపం, కృష్ణ మహల్ సెంటర్ , బ్యారన్ నగర్ రోడ్డు రైస్ మిల్లు ప్రాంతం , సి ఆర్ కాలని, ఏ ఎం జి హాస్టల్ మున్సిపల్ కార్యాలయం వద్ద నెహ్రూ నగర్, గుర్రాల చావిడి ,రూరల్ పోలీస్ స్టేషన్, చౌత్రా సెంటర్,కళా మందిర సెంటర్ , కేబీ రోడ్డు ,పండరి పురం షుగాలి కాలని ,ఎన్టీఆర్ కాలని, మద్ది నగర్ తదితర ప్రాంతాల్లో అర్ధరాత్రి పూట గుంపులుగా చేరి ఆరుస్తూ ప్రజలను నిద్ర లేకుండా చేస్తున్నాయి. శానిటేషన్ అధికారులు ఏర్పాటు చేసిన డంపర్ బిన్‌ల వద్ద సమూహంగా చేరుతున్నాయి. పారిశుధ్య కార్మికులు నివాసాల నుంచి తీసుకువచ్చిన వ్యర్థాలను డంపర్‌బిన్‌ల వద్ద ఉంచడంతో ఆ వ్యర్థాలకు అలవాటుపడిన వీధి కుక్కలు ఇక్కడే స్థావరాన్ని ఏర్పరుచుకున్నాయి. రోడ్డు ప్రక్కనే నిలిపి ఉన్న వాహనాల కింద నక్కి పాదచారులపై ఒక్కసారిగా విరు చుకు పడుతున్నాయి. వాహనదారులను కూడా వదలకుండా వాహనాల వెంట గంపులుగా వెంబడిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వీటి బెడదను తాళలేక రాత్రి వేళలో స్థానికులు ఈ రోడ్డులో నడవడం మానివేశారు. ఇక్కడి పరిస్థితి తెలియని స్థానికేతరులు ఈ రోడ్డులో ప్రయాణిస్తున్నప్పుడు వారిని వెంటాడిన ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. అధికారుల దృష్టికి అనేక మార్లు సమస్య తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

**విద్యార్థులకు తప్పని కుక్కల బెడద..**

8,9,10,13,14,18,33,34,36,37,38, వార్డుల పరిధిలో..పలు ;కాలనీల్లో విద్యార్దులను ప్రజలను వీధి కుక్కల బెడద తప్పటం లేదు. అంతర్గత రోడ్డులోని ;కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. ఆయా వార్డుల పరిధిలో , వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. కుక్కలు కాలనీలోని ఖాళీలస్థలాల్లో ఉంటూ ఉదయం పూట పాఠశాల లకు వెళ్ళే విద్యార్థుల దగ్గర నుంచి మొదలుకొని పెద్ద వారి వరకు వాహనదారులు, పాదచారుల వెంటపడుతున్నాయి.అత్య అవసరం ఉండి రాత్రి వేళల్లో బయటకు రావాలంటే ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని రావలసిన పరిస్థితులు ఉన్నాయి అని, ఉదయం వాకింగ్ కు వెళ్ళాలన్న కుక్కల భయం వెంటాడుతుందని పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ;వీధి కుక్కల బెడద ;తొలిగించాలని పుర ప్రజలు ;కోరుతున్నారు.

**చర్యలు తీసుకుంటాం...శ్రీ హరిబాబు...**

కుక్కలు అధికంగా ఉన్నాయి వాటిని అరికట్టేల చర్యలు తీసుకుంటున్నాం ప్రభుత్వం మార్గ దర్శకాలు ఇవ్వడం జరిగింది రాష్ట్ర వ్యాప్తంగా టెండర్లు నిర్వహించడం జరిగింది ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని. మున్సిపల్ కమిషనర్ పతి శ్రీ హరిబాబు తెలిపారు.

# రాజీనామానా? బర్తరఫ్ నా నిర్ణయించుకోవాల్సింది ప్రధాని మోడీ,అమిత్ షా లే






**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 19:**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం 140 కోట్ల మంది భారత ప్రజలను అవమానించడమేనని అందుకు బాధ్యత వహించి జాతీయ హోంశాఖామంత్రి బహిరంగ క్షమాపణ చెప్పి స్వచ్ఛందంగా రాజీనామా చేయడమా లేక మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయించుకోవడమో నిర్ణయించుకోవాలని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాటూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ధర్నా లో పాల్గొన్న రాధాకృష్ణ మాట్లాడుతూ పార్లమెంటు సభ్యునిగా జాతీయ హోం శాఖ మంత్రిగా పలుమార్లు ప్రమాణ స్వీకారం చేసింది ఎవరు రాసిన రాజ్యాంగమో అమిత్ షా మరిచిపోయారా అని సూటిగా ప్రశ్నించారు. ఈ దేశంలో హిందువులు, ముస్లింలు క్రైస్తవులు పవిత్ర గ్రంథాలుగా భావించే భగవద్గీత కురాన్ బైబిల్లో ఆయా వర్గాలకు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తే 140 కోట్ల మంది భారతీయులందరికీ ప్రాతినిధ్యం వహించేది డాక్టర్ బాబాసాహెబ్ రచించిన భారత రాజ్యాంగం అని హోం మంత్రి కి గుర్తు లేకపోవడం దురదృష్టకరమన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న మాట్లాడుతూ జాతీయ నాయకులను, రాజ్యాంగ నిర్మాతను అవమానించడం భారతీయ జనతా పార్టీ నాయకులకు అలవాటుగా మారిందని దీనిని దేశంలోని అధిక సంఖ్యాకులైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల ప్రజలు సహించబోరని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని విమర్శించడం ఆకాశం మీద ఉమ్మేయడమేనని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ఉప్పుటూరి అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ప్రజలందరూ ఐక్యంగా మెలగాలని సామాజిక అంతరాలు పోగొట్టి సమ సమాజాన్ని స్థాపించడం కోసం అద్భుతమైన రాజ్యాంగాన్ని రచించి ప్రపంచానికి తలమానికంగా నిలిపిన అంబేద్కర్ ని విమర్శించడం సిగ్గుచేటు అని విమర్శించారు. మన దేశంతో పాటు ప్రపంచ దేశాలు ఎంతగానో గౌరవిస్తుంటే స్వయానా మన దేశ హోం శాఖ మంత్రి విమర్శించడం అత్యంత దుర్మార్గమని దేశ ప్రజలంతా కులమత ప్రాంతాలకు అతీతంగా అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నారని అన్నారు. నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ బాజీ మాట్లాడుతూ పేద ప్రజల దేవుడు బాబాసాహెబ్ అంబేద్కర్ను అవమానించడం అంటే దేశ మాతను అవమానించడమేనని అందుకే దేశ ప్రజలంతా ముక్తకంఠంతో అమిత్ షా రాజీనామా కోరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మొట్టమొదట తహశీల్దార్ కార్యాలయం ఎదుట గల బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహాలను క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి జోహార్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని అమిత్ షా రాజీనామా చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఉప్పుటూరి అనిల్ కుమార్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జాస్తి నాగాంజనేయులు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కాటూరి కోటేశ్వరరావు పట్టణ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కొల్లా బత్తుల అనిల్ కుమార్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ పట్టణ భారత జాతీయ విద్యార్థి సంఘం అధ్యక్షుడు షేక్ బాషా ఎడ్లపాడు మండల కాంగ్రెస్ నాయకులు వల్లెపు సుబ్బారావు, నియోజకవర్గ ఎస్సీ నాయకులు పుల్లగూర పరదేశి చిలకలూరిపేట మండల కాంగ్రెస్ నాయకులు ఎం విశ్వేశ్వరరావు, షేక్ అమానుల్లా చిలకలూరిపేట మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు షేక్ ఖాజాబుడే బీసీ నాయకులు ఉప్పాల బాబు మాచవరపు కొండలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల వెంకటరత్నం దాసరి శ్యాంబాబు మంగళగిరి శ్రీనివాసరావు పెదలంక వెంకటేశ్వర్లు రసపుత్ర రామాంజనేయ సింగ్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కులను అందజేసిన : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 19**

పట్టణానికి చెందిన గోపిదేశీ త్రివేణి, హరికృష్ణ దంపతులకు జన్మించిన కవల పిల్లలకు అత్యవసర వైద్యం నిమిత్తం వరలక్ష్మి ఆసుపత్రి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 3లక్షల రూపాయలకు సంబంధించిన ఎల్, ఓ,సీ, ని మాజీ మంత్రి , స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అందించడం జరిగింది.సహాయం అందుకున్న సదరు లబ్ధిదారులు మాట్లాడుతూ, అడిగిన వెంటనే పిల్లల వైద్యం కోసం సహాయ హస్తం అందించిన శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కు తమ ధన్యవాదాలు తెలియజేశారు.


## ది చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, చిత్తూరు

(రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ)

(Fully Computerised CBS Bank)

RBI లైసెన్సు నెం. RPCD. (H).CO.OP./ 18/05.08.03/2011-12, Dt. 28-11-2012

**చిత్తూరు జిల్లా మహిళా సంఘాలకు డి.సి.సి. బ్యాంకు నీరాజనం**

పొదుపు మహిళ సాధికారతే మన డి.సి.సి. బ్యాంకు ధ్యేయం

డి.సి.సి. బ్యాంకు 39 బ్రాంచీల ద్వారా స్వయం సహాయక గ్రూపులకు సీనియారిటీ ప్రాతిపదికన అర్హత మేరకు రూ. 2.00 లక్షల నుండి రూ. 20.00 లక్షల వరకు విరివిగా ఋణములు మంజూరు చేయబడును.

**డి.సి.సి. బ్యాంకు 39 బ్రాంచీల ద్వారా పొందే ఋణముల వల్ల స్వయం సహాయక గ్రూపులకు కలుగు ప్రయోజనాలు**

* ఋణములపై అత్యంత తక్కువ వడ్డీ10% (కేవలం 83 పైసలు మాత్రమే)
* ఎటువంటి ప్రాసెసింగ్ ఛార్జెస్ లేవు
* ఎటువంటి డాక్యుమెంటేషన్ ఛార్జెస్ లేవు
* ఎటువంటి ఇన్స్‌పెక్షన్ ఛార్జెస్ లేవు
* ఋణము మంజూరు సమయంలో ఋణ మొత్తం నుండి ఎటువంటి బలవంతపు డిపాజిట్ సేకరణ జరగదు.
* ఎటువంటి ఇన్సూరెన్స్ పథకముల కొరకు ఒత్తిడి చేయడం జరగదు.
* కేవలం రూ. 250/-లతో పొదుపు ఖాతా ప్రారంభము చేయబడును.
* ఇతర బ్యాంకులలో ఋణం పొంది ఋణ ఖాతాను ముగించి తదుపరి డోస్ ఋణం కొరకు వెయిటింగ్‌లో వుండి డి.సి.సి. బ్యాంకునకు మైగ్రేట్ అయ్యే గ్రూపులకు సీనియారిటీని పరిగణలోకి తీసుకొని అర్హత మేరకు ఋణ సౌకర్యం.
* పొదుపు గ్రూపులకు తెలియకుండా వారి ఖాతాల నుండి ఎటువంటి అదనపు ఛార్జెస్ వసూలు చేయబడవు.
* రాష్ట్ర ప్రభుత్వం వారు ఇచ్చు వడ్డీ రాయితీ మరియు ఇతర మొత్తములు ఖాతాలోకి నేరుగా జమచేయబడును.
* పొదుపు మహిళల్లారా! రండి మన బ్యాంకులో పొదుపు / ఋణ ఖాతా ప్రారంభించండి. మన డి.సి.సి. బ్యాంకు అందించే అద్భుతమైన ప్రయోజనాలు పొందండి. ఎటువంటి అదనపు ఛార్జెస్ లేకుండా సేవలందించే సహకార బ్యాంకును ఆదరించి మిమ్మల్ని మీ యొక్క ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోండి.

పూర్తి వివరములకు సంబంధిత బ్రాంచి మేనేజరును సంప్రదించండి.

